# రేవంత్ అసమర్థ పాలనకు నిదర్శనం ఈ బడ్జెట్

## కాంగ్రెస్ నాయకుల జేబులు నింపే కుట్ర.?

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి మార్చి 19(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శింస్తూ బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల నాయకుల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. అందులో భాగంగా బడ్జెట్ లో రూ. 6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని, గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని, తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు. అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి, అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందాన్నారు. అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆయన ప్రకటన లో విమర్శించారు.

# రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలో మూడు ప్రథమ బహుమతులు



హనుమకొండ, మార్చి 19(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండకురాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలోమూడు ప్రథమ బహుమతులను కళాశాలవిద్య కమీషనర్ ప్రకటించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేసినాడు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ జువాలజీ, కెమిస్ట్రీ, హిస్టరీ సబ్జెక్టులు జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ బహుమతులను సాధించాయని సంతోషం వ్యక్తం చేశారు. కళాశాలలోఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూఈ నెల 4,5,6 తేదీలలో హైదారాబాద్ లో నిర్వహించిన జిజ్ఞాస రాష్ట్ర స్థాయి పోటీలకు కళాశాల నుండి మొత్తం ఎనిమిది సబ్జెక్ట్ లు పంపించగా అందులో జువాలజీ నుండి డా. జి.సుహాసిని పర్యవేక్షణలో " గ్రీన్ సింథసిస్ ఆఫ్ కాపర్ నానో పార్టికల్స్ యూసింగ్ విథానియా సోమ్నిఫెర (ఎల్)లీఫ్ ఎక్స్ ట్రాక్ట్ కారాక్టరైజేషన్ అండ్ యాంటివైరల్ యాక్టివిటీఅగైనెస్ట్ ఇన్ఫూయాంజా వైరస్"అనే అంశంపై ,అదే విధంగా కెమిస్ట్రీ నుండి డా. ఎం.అరుణ పర్యవేక్షణలో"సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ మోనోమర్ ఫ్రం కాస్టర్ ఆయిల్ యూజింగ్ ఎఫ్ ఈ సి ఎల్ 3 ఆస్ అన్ ఎకో ఫ్రెండ్లీ అండ్ ఇనెక్స్పెన్సివ్ క్యాటలిస్ట్ " అనే అంశంపై, అట్లాగే హిస్టరీ లో డా.కొలిపాక శ్రీనివాస్ పర్యవేక్షణలో " ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ కాకతీయాస్ ఏ కేస్ స్టడీ ఆఫ్ ముప్పారం టెంపుల్ ఆఫ్ ధర్మసాగర్ మండల్ ఆఫ్ హనుమకొండ" పైన విద్యార్థులు ప్రదర్శించిన జిజ్ఞాస రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ బహుమతులను సాధించడం కళాశాలకు గర్వకారణమని ,ఇది కళాశాల అధ్యాపకులు ,విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని ఆనందంతో అన్నారు. ఈసందర్భంగా జిజ్ఞాస పర్యవేక్షక అధ్యాపకులు డా. జి.సుహాసిని (జూవాలజీ), డా. ఎం.అరుణ(కెమిస్ట్రీ), డా. కె.శ్రీనివాస్(హిస్టరీ) మరియు జిజ్ఞాస పరిశోధక విద్యార్థులను ప్రిన్సిపాల్, బోధన ,బోధనేతర సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఐక్యుఎసి కోఆర్డినేటర్ డా.డి.సురేష్ బాబు,జిజ్ఞాస కోఆర్డినేటర్ డా. ఎం.ప్రశాంతి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు , బోధనేతర సిబ్బంది,మరియు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

# బీసీల సంక్షేమానికి నిధులను పెంచాలి.!

### - రాష్ట్ర అధ్యక్షుడు టి వెంకట్రాఘులు



హనుమకొండ, మార్చి 19(వుదయం జిల్లా ప్రతినిధి) : బుధవారం రాష్ట్ర శాసనసభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు బీసీలను నిరాశపరిచిందని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు.రూ. 3లక్షల 4 వేల 965 కోట్ల బడ్జెట్లో 56 శాతానికి పైగా ఉన్న బీసీల సంక్షేమానికి కేవలం రూ.11, 405 కోట్లు మాత్రమే ప్రతిపాదించడం అన్యాయమన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో, విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లులు శాసనసభలో చేసి బీసీల విశ్వాసాన్ని చూరగొని అభినందనలు అందుకున్న ప్రభుత్వం బడ్జెట్లో తగిన విధంగా నిధులు కేటాయిస్తుందని ఆశించడం జరిగిందన్నారు. కామారెడ్డి డెకరేషన్ లో బీసీలకు సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు కేటాయించి బీసీల సంక్షేమానికి కృషి చేస్తామని వాగ్దానం చేసినారని, కానీ గత సంవత్సర బడ్జెట్ లో రూ. 9,200కోట్లుమాత్రమేకేటాయించారని ఈ సంవత్సర బడ్జెట్ లోనైనా గతంలోని రూ.10,800 కోట్లు మరియు ఈ సంవత్సరం బడ్జెట్ లోరూ. 20,000 కోట్లు మొత్తంగా రూ.30,800 కోట్లుకేటాయించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తే పట్టించుకోక పోవడం శోచనీయంగా ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం బడ్జెట్ ప్రతిపాదన సవరించి బీసీ సంక్షేమానికి నిధులనుపెంచాలన్నారు. రాష్ట్రంలోని చేతి వృత్తిదారులకు కూడా బడ్జెట్లో తగిన విధంగా నిధులుప్రతిపాదించలేదన్నారు. చేనేత, గీత,మత్స్య, రజక, క్షౌర, గొర్రెల పెంపకం దారుల,వడ్రంగి,కమ్మరి, కుమ్మరి మొదలైన వారికి తగిన విధంగా బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పట్టణ ప్రజల దాహార్తికి ఇచ్చేందుకు కృషి...

### అమృత 2.0 లో భాగంగా 41.50 కోట్ల నిధుల మంజూరు...

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా తాళ్లచెరువు నింపేందుకు కృషి...

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు




కోరుట్ల మార్చి 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా అమృత్ 2.0 లో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీకి 41. 50 కోట్లు నిధులు మంజూరు కావడ్డాయని దీనిలో భాగంగా బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన ఎకిన్ పూర్ పట్టణ శివారులో గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కెనాల్ ను సందర్శించి అట్టి కెనాల్ నుండి పైపులైన్ ద్వారా తాళ్లచెరువు లో నీళ్ళు నింపడం కోసం ఆర్డీవో మున్సిపల్ కమిషనర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సందర్శించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తుందని అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే ఎండాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహత్తిని తీర్చడం కోసం అమృత్ 2.0 లో భాగంగా 41.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని దీనిలో భాగంగా ఎకిన్ పూర్ పట్టణ శివారుణ గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా తాళ్ల చెరువును నింపడం కోసం రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులతో మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందని పైపులైన్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఏమైనా నష్టం వాటిల్లితే ప్రభుత్వం ద్వారా అందజేసేలా కృషి చేస్తామన్నారు అలాగే మిషన్ భగీరథకు ప్రత్యామ్నాయంగా ఇట్టి పైప్లైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు కావున రైతులు సహకరించాలని కోరారు అలాగే రాబోయే ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని కోరుట్ల పట్టణంలో గల 33 వార్డులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రత్యేక నిధుల ద్వారా 33 బోర్లు మంజూరు వేయించడం జరుగుతుందని వాటిని త్వరలోనే వేసేలా కృషి చేస్తామన్నారు అలాగే తాళ్లచెరువు కంచేరకుంట మద్దుల చెరువు లలో పూడిక తీయడం ద్వారా నీటి స్టోరేజీ పెరుగుతుందన్నారు అనంతరం ఆర్డీవో జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ 2.0 లో భాగంగా చేపట్టబోయే పైపుల నిర్మాణం ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందేలా చూస్తామని అంతే కాకుండా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోనే పనులు ప్రారంభించేలా కృషి చేస్తామన్నారు అనంతరం కమిషనర్ రామకృష్ణ మాట్లాడుతూ రాబోయే ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని కోరుట్ల పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అమృత్ 2.0 లో భాగంగా ప్రభుత్వం ద్వారా 41.50 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని ఇట్టి నిధుల ద్వారా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కెనాల్ నుండి పైప్ లైన్ ద్వారా తాళ్ల చెరువును నింపి తద్వారా ఫిల్టర్ బెడ్ ద్వారా ఫిల్టర్ చేసి పట్టణ ప్రజలకు మంచినీరు అందేలా కృషి చేస్తామన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీవాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ మున్సిపల్ డిఈ ఏఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈ ఏఈ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ శీలం వేణుగోపాల్ సంఘ లింగం జిందం లక్ష్మీనారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ శోగ్రాభి సదుల వెంకటస్వామి చిట్యాల లక్ష్మీనారాయణ రియాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదంపై హర్షం

### - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్



హనుమకొండ, మార్చి 19(వుదయం జిల్లా ప్రతినిధి) : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, వ్యాపార, వాణిజ్య రంగాల్లో సమానమైన వాటా దక్కాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గత కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా బీసీలంతా ఏకమై ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే జనగణనలో కులగణన చేపట్టి బీసీలకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పిస్తామని హామీనిచ్చారని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి...అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన చేపట్టి బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేసినందుకు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో బుధవారం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆయన మాటకు కట్టుబడి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మత్తులు పొన్నం ప్రభాకర్ గౌడ్ లు బిల్లు ప్రవేశపెట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాల్లో వివక్షతకు గురై, వెనుకబడి పోతున్నారని, జనాభాలో 10 శాతం లేని అగ్రవర్ణ కులాలు అన్ని రంగాలను ఆక్రమించుకొని బీసీలను బానిసలుగా మార్చుతున్న తరుణంలో గత కొన్ని దశాబ్దాలుగా బీసీల హక్కులకై బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేస్తున్న తరుణంలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల కోటాలో, విద్యా, ఉద్యోగ, రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే తరహాలో కేంద్ర ప్రభుత్వంపై జనగణనలో కులగణన జరిగేలా ఒత్తిడి తెచ్చి చట్టసభల్లో రిజర్వేషన్లు బీసీల జనాభా ప్రాతిపదికల దక్కాలంటే పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిజెపి, బీఆర్ఎస్ అధినాయకత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్ల యాదవ్, బచ్చు ఆనందం, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్, మారగోని రవి, అరేగంటే నాగరాజు, తమ్మేలా శోభరాణి, సులోచన, ప్రమోద, పంజలా మధు గౌడ్, మేర్గు శంకర్, సుమన్ రాజు, నగేష్, అజయ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం...

### ఎస్సీ వర్గీకరణ బిల్లు కు ఆమోదం...



జగిత్యాల మార్చి 19 (వుదయం ప్రతినిధి) శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదం పొందిన సందర్భంగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధుమాల రాజ్ కుమార్ ఆద్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన జగిత్యాల నియోజకవర్గ నాయకులు అంబేద్కర్ సంఘం సభ్యులు ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ దుమాల తిరుపతి కొంగర పవన్ దుమాల గంగాధర్ నక్క గంగాధర్ మ్యాకల పవన్ మేక పవన్ సంకె మహేష్ గజ్జెల రాజు మహేశ్వర్ రెడ్డి క్రాంతి డాన్ శ్రీను ఎవుసం గంగాధర్ దుమాల చంద్రం దుమల శ్రీనివాస్ ఇప్పల భూమయ్య, మహేశ్వర్ రావు మసీదు రాజాం తడగొండ భూమయ్య తడగొండ లక్ష్మణ్ కిషన్ బొల్లారపు మహేష్ బదుగు శ్రీనివాస్ నరేష్ రెండ్ల మహేష్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. %శ్రీ

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే,మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం



యాదాద్రి భువనగిరి/మార్చ్ 19 వుదయం పతినిధి:- మోత్కూరులో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగొని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ,మంత్రుల ఫొటోలకు పాలాభిషేకం నిర్వహించారు

ఈ సందర్భంగా గుండగొని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో మందికి విద్య,రాజకీయ,ఉపాధి అవకాశాలు కలిపిస్తాయని,గత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలను ఓటు బ్యాంకు గా చూశాయి తప్ప వారికి ఎలాంటి అవకాశాలు కలిపించలేదని అన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు,యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి మందుల సురేష్, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యాక్షురాలు అన్నెపు పద్మ,పొలినేని అన%శీ%దమ్మ స్వామి రాయుడు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్,బయ్యని రాజు,గుండు శ్రీను,అన్నెపు నర్సింహా,పల్లపు సమ్మయ్య,కోమటి జనార్దన్ ,శేఖర చారి,గంజి మంగమ్మ,కోమటి మచ్చగిరి,అన్ని గ్రామ శాఖల అధ్యకులు పొడిచెడు పేలాపూడి మధు, సదర్శపూర్ పల్లెర్ల భాస్కర్,పాటిమాట్లా సల్ల యాదయ్య,దాచారం సురారం నవీన్,అనజీపురం బర్రె కృష్ణ,దత్తప్పగూడం గుండు యాదగిరి,పాలడుగు ఎడ్ల భాగవంత్,పనకబండ సుధగాని పాండు రాగిబావి రాంపక రాము, పాల్గొన్నారు.

# సువర్ణ పుష్పార్చన...



కోరుట్ల మార్చి 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో షోడశ (17) వార్షికోత్సవం సందర్భంగా బుధవారం శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీమన్నారాయణ స్వామి దేవాలయ మండపంలో సువర్ణ పుష్పార్చన కార్యక్రమం యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఇందులో భాగంగా ఉదయం సుప్రభాత సేవ నిత్యారాదన శాత్తుముత్తై శాంతి పాఠం చతుస్థానార్చన నిత్య హవనం పంచసూక్తవనం పూర్ణాహుతి నిర్వహించారు ఈకార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీకాంతాచార్యులు బాలాజీ స్వామి వరుణ్ వాసుదేవాచార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపెరంబదూరి శ్రీనివాసాచార్యులు మర్రిపల్లి రంగాచార్యులు ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులు బూరుగు తిరుమల్ గాయత్రీ దంపతులు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ ఉప్పులూరి రాఘవులు పడాల వెంకటేశ్వరరావు చిలుక గంగాధర్ పరిసర గ్రామాల ప్రజలు కాలనీ వాసులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## మరుగుదొడ్ల ప్రారంభం...



కోరుట్ల మార్చి 19 (వుదయం ప్రతినిధి) భీమారం మండలం వెంకట్రావుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన మరుగుదొడ్లను బుధవారం భీమారం మండల తహసిల్దార్ రవి కిరణ్ ఎంపీడీవోలు పద్మజ నీరజ తో కలసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మరుగుదొడ్లను ఉ పయోగించుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్ ఈసీ నవీన్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ సెక్రటరీ ప్రవీణ్ స్థానిక నాయకులు కొత్తపల్లి అజయ్ ఉత్కం అజయ్ నాయకులు లహరిక మారుతి గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ రాజిరెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

## శాసనసభను తప్పుదోవ పట్టించిన ఎమ్మెల్యే...

### కోరుట్ల ఎమ్మెల్యేను నిలదీసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల మార్చి 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి నియోజకవర్గం పై ఏమాత్రం అవగాహన లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం శాసనసభలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని శాసనసభలో మాట్లాడి సభను తప్పుదోవ పట్టించారని పోలీసులు రైతులను ఎవరిని పోలీసులు అరెస్టు చేయలేదని అరెస్టు చేస్తే వారి పేర్లు బయట పెట్టాల్సిందిగా జువ్వాడి కృష్ణారావు ఎమ్మెల్యేను నిలదీశారు కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం రేగుంట పెద్దవాగు కు మాటు విషయంలో కూడా ఎమ్మెల్యే సబను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు జనవరి 22న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు భారీ చిన్న తరహా నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి రేగుంట మాటు కాలువ పునరుద్ధరణ కోసం సంబంధిత ఇరిగేషన్ అధికారులతో అంచనాలు వేయించి మంజురి కోసం ఇచ్చాడని అది



మంజూరి దశలో ఉందని ఈ విషయాన్ని తెలుసుకున్న సంజయ్ దీన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా తాను మాటు కాలువ నిర్మాణానికి నిధులు తీసుకొస్తున్ననని ప్రచారం చేసుకునే దుర్బుద్ధి దాగి ఉందని జువ్వడి కృష్ణారావు అన్నారు మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో రైతులను పోలీసులు అరెస్టు చేశారని తప్పుడు ఆరోపణలు చేశారని ఏ ఒక్కరైతును కూడా పోలీసులు అరెస్టు చేయలేదని అరెస్టు చేసి ఉంటే వారి పేర్లు బయటపెట్టాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రుణమాఫీ పై చేసిన ప్రకటన ను ఎమ్మెల్యే సంజయ్ వక్రీకరించి మాట్లాడారని అన్నారు కోరుట్ల ప్రాంతంలో గతంలో ప్రభుత్వం ప్రైవేట్ భాగస్వామ్యంలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే ఆ కళాశాలను హైదరాబాద్ కు తరలించి కోటాను కోట్ల డబ్బు సంపాదించుకున్నారని కల్వకుంట్ల సంజయ్ ని జువ్వాడి కృష్ణారావు విమర్శించారు తండ్రి కొడుకులు కోరుట్ల నియోజకవర్గంలో 15 సంవత్సరాలుగా అధికారం చేలా ఇస్తూ చేసిన అభివృద్ధి ఏమి లేదని జువ్వాడి కృష్ణారావు మండిపడ్డారు

## రాయికల్ సారంగాపూర్ మండలాల్లో విస్తృత పర్యటన...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు వేగవతంగా పూర్తి చేయాలి...**



జగిత్యాల మార్చి 19 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండల బొర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలించి నెల రోజుల వరకు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు అల్లిపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి ఏప్రిల్ మొదటి వారంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు సారంగాపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్ వర్క్స్ అని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు నగునూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవాఖాన నిర్మాణ దశలో ఉన్న పనులను పరిశీలించి 2 నెలల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు హెల్త్ సబ్ సెంటర్లు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద చేపడుతున్న సిసి రోడ్డు వర్క్స్ అన్ని కూడా వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తోపాటు ఆర్డీవో మధు సుధన్ డిఈ మిలిందు ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు...



కోరుట్ల మార్చి 19 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అసెంబ్లీలో బీసీపీ ఆమోదించి ఎస్సీ వర్గీకరణకు అంగీకారం తెలిపిన సందర్భంగా బుధవారం కథలాపూర్ మండలం కలిగుట గ్రామం నుండి కథలాపూర్ మండల కేంద్రం వరకు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం కథలాపూర్ మండలం కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ కులగనన చేసి దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచిందని బీసీ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదించి ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపి మరోసారి కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షపాతి అని నిరూపించుకుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఇట్టి బైక్ ర్యాలీ లో రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు లింగ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాశవత్రి వంశీ అంబటి రాధాకృష్ణ వెలిచాల సత్యనారాయణ ఎస్సీ సెల్ పంబాల శంకర్ మండల కాంగ్రెస్ కార్యదర్శి జువ్వాజి రవి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని తమ సంతోషాన్ని తెలిపారు

## ఎంపీ నిధుల మంజూరు...

### హర్షం వ్యక్తం చేసిన కథలాపూర్ మండల బిజెపి నేతలు



కోరుట్ల మార్చి 19 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కథలాపూర్ మండలంలోని నాలుగు గ్రామాలకు ఎంపీ నిధుల కేటాయించడంతో భారతీయ జనతా పార్టీ మండల శాఖ బిజెపి సభ్యులు హర్షం వ్యక్తం చేశాయి ఇందులో భాగంగా సిరికొండ తండ్రియాల కథలాపూర్ గ్రామాలకు బోరు మోటర్ దూలూర్ రజక సంఘ భవనానికి తొమ్మిది లక్షల రూపాయలు విధులు మంజూరు చేయడం పట్ల పార్లమెంటు సభ్యులు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు చేన్నమనేని వికాస్ రావు లకు కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు బద్రి సత్యం కథలాపూర్ మహేష్ కాసోజీ ప్రతాప్ నరేండ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి తెడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో... సుజిత్ రావు



మెట్ పల్లి మార్చి 19 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఇట్టి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి నాయకులు ఎండి జాఫర్ ఇప్పపల్లి గణేష్ మామిడి రాజశేఖర్ రెడ్డి రాజేందర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

### జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల మార్చి 19 (వుదయం ప్రతినిధి) కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా విద్య అధికారి చీఫ్ సూపర్డింట్ వెహికల్ ఇంచార్జ్ సిట్టింగ్ స్క్వాడ్ ప్రిన్సిపల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు జిల్లాలో మొత్తం 67 పరీక్ష కేంద్రాలలో 11,865 మంది విద్యార్థులు బ్యాక్ లాగ్ విద్యార్థులు 285 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు 10వ తరగతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయన్నారు అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు పరీక్ష జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు సీసీ టీవీ కెమెరాల నిఘాలో పరీక్షలను జరుగుతాయన్నారు పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్స్ స్మార్ట్ వాచ్లు అనుమతి లేదన్నారు ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు ఉ ంటుందని పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు పరీక్ష కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు ఈ సమావేశంలో జిల్లా విద్య అధికారి రాము సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## జీర్ష్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ



కోరుట్ల మార్చి 19 (వుదయం ప్రతినిధి) భీమారం మండలం వెంకట్రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీర్ష్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమారం మండల తహసిల్దార్ రవి కిరణ్ మేడిపల్లి ఎంపీడీవో పద్మజ భీమారం ఎంపీడీవో నీరజ లు విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికిరణ్ మేడిపల్లి ఎంపీడీవో పద్మజ భీమారం ఎంపీడీవో నీరజ భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి జీర్ష్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ ఉపాధి హామీ ఈసీ నవీన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ స్థానిక నాయకులు కొత్తపల్లి అజయ్ ఉత్తమ్ అజయ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పొలం బాట కార్యక్రమం..

**విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన...**

**మెట్పల్లి డి ఈ గంగారం**



కోరుట్ల మార్చి 19 (వుదయం ప్రతినిధి) పొలం బాట కార్యక్రమంలో భాగంగా కోరుట్ల రూరల్ సెక్షన్ పరిధిలోని మాదాపూర్ గ్రామంలో మెట్పల్లి డిఈ గంగారం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్ల వినియోగం వల్ల లాభాలను ఆటోమేటిక్ స్టార్టర్ల వల్ల జరిగే నష్టాలను రైతులకు క్లుప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో మాదాపూర్ మాజీ సర్పంచ్ దారిశెట్టి రాజేష్ గ్రామ రైతులు విద్యుత్ శాఖ ఏడిఈ ఆంజనేయరావు ఏఈ భూక్య శ్రీనివాస్ దయల్ ఇన్స్పెక్టర్ దేవరాజు లైన్మెన్ కుమారస్వామి విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి. బొల్లు ప్రసాద్

కోదాడ టౌన్ మార్చి 19(వుదయం) ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు ప్రసాద్ లు అన్నారు. బుధవారం కోదాడ పరిధిలోని తమ్మరలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాలుగో మహాసభల సందర్భంగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించి అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగ సమస్యలను పరిష్కరించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగి రెండు లక్షల రుణమాఫీ కాని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నిధులు పూర్తిస్థాయిలో నేటి వరకు జమ కాలేదని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. సాగర్ ఆయకట్టు చివరి భూములకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, రైతు సంఘం సహాయ కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి, పోతురాజు



రాజేశ్వరరావు, దంతాల శేషయ్య, కొండ కోటేశ్వరరావు, రామకృష్ణ, బత్తినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరి పైరుతో శాసన మండలికి ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్, మార్చి19(వుదయం ప్రతినిధి): ఎండిన వరి పైరుతో బుధవారం నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల బుధవారం కవిత మిగిలిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలతో శాసన మండలికి వచ్చి నిరసన తెలిపారు. ఆమె మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడ్డాయి. నీళ్లు ఉన్నాయి. ఎండల వల్ల పంటలు ఎండుతున్నాయని అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ మీద కోపంతో కాళేశ్వరం నీళ్లు వాడుకోక పోవడం కరెక్ట్ కాదని.. ఇప్పటికైనా ఉన్న నీటి వనరులు వాడుకొని రైతులకు నీళ్లు ఇవ్వాలన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ, మార్చి19(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ బడ్జెట్ సమావేశంలోనే 18 వేల ఫిక్స్ జీతం చేయాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పని ఒత్తిడి తగ్గించి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

## నకిలీ పత్తి విత్తనాలు వాడితే రైతులు తీవ్రంగా నష్టపోతారు



బెల్లంపల్లి, మార్చి19 (వుదయం ప్రతినిధి)నకిలీ పత్తి విత్తనాలు అమ్మడం కొనడం నేరమని తాండూరు ఎస్ ఐ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలం రేచినీలో గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. పంట సీజన్ ప్రారంభం కాక ముందే కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి గ్రామాల్లో ప్రభుత్వం నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని వాటిని ఎవరు రైతులు నమ్మి కొనుగోలు చేయవద్దని సూచించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రైతులు ప్రభుత్వం ఆమోదితం పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో కొనుగోలు చేసుకోవాలని వెంటనే సంబంధిత రసీదును తీసుకోవాలి .నకిలీ విత్తనాలు ఎక్కడైనా అమ్ముతున్నట్లు నిల్వ ఉన్నట్లు సమాచారం తెలిస్తే తమకు వెంటనే తమకు8712656575 ఫోన్ చేసి తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉ ంచడం జరుగుతుందని అన్నారు.

# పాపయ్య కుంటను కబ్జాల నుండి కాపాడే అధికారులు లేరా ?

- ఎన్ఎంసి బిజెపి నాయకులు
- పాలక మండలి లేదు ఒత్తిడి లేదు ఐన ఫలితం శూన్యం
- కబ్జాలు చేస్తుంటే అధికారులు ఎం చేస్తున్నారు ?
- గతంలో పెన్సింగ్ కోసం కేటాయించిన రూ.24 లక్షలు ఏమైనవి ?
- 11 ఎకరాల చెరువును కబ్జాలతో 5 ఎకరాలకు మిగిలింది





కుత్బుల్లాపూర్, మార్చి 19,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ లోని పాపయ్య కుంట పరిసరాలలో కబ్జాదారులు కబ్జాలకు ప్రయత్నిస్తున్నారని తెలిసి నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పాపయ్య కుంట చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013 కు పూర్వం దాదాపు 11 ఎకరాల పైచిలుక ఉన్న పాపయ్య కుంట చెరువు విస్తీర్ణం 2013 తర్వాత దాదాపు 8 ఎకరాల వరకు కుషించుకుపోయిందని 2025 వచ్చేసరికి పాపయ్య కుంట చెరువు విస్తీర్ణం 5 నుండి 6 ఎకరాలకు తగ్గిందని అధికారులు ఇప్పటికైనా పట్టించుకోకపోతే రాబోయే ఐదు సంవత్సరాల తర్వాత ఇక్కడ ఒక చెరువు ఉండేదట అని చెప్పుకుంటారని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో దాదాపు చిన్న పెద్ద చెరువులు కలిపి దాదాపు 25 చెరువులు ఉంటాయని ఈ చెరువులకు ఫెన్సింగ్ వేసి కాపాడవలసిన ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ కమిషనర్ ఎందుకు చెరువులను కాపాడడంలేదని 2024 సెప్టెంబర్ లో పాపయ్య కుంట చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి దాదాపు 24 లక్షలు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కేటాయించారని చెబుతున్న అధికారులు ఇప్పటివరకు చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరగలేదని మరి ఆ 24 లక్షల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో ఇక్కడున్నటువంటి అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు తెలుపలని గతంలోనే చెరువు బఫర్ జోన్ లో అక్రమంగా కొన్ని అపార్ట్మెంట్స్ వెలసినప్పుడు వాటిని తూతూ మంత్రంగా కూల్చి వేస్తున్నామని ప్రకటించిన అధికారులు ఇప్పుడు అవే అపార్ట్మెంట్లు పూర్తీ అయ్యి అందులో ప్రజలు కూడా నివాసం ఉంటున్న పరిస్థితి రాత్రికి రాత్రి వివిధ బిల్డింగ్ మెటీరియల్ చెరువు పరిసర ప్రాంతాలలో వివిధ ట్రక్కు డాక్టర్ల ద్వారా తరలించి చదును చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి వారి పైన కేసులు వేసినప్పుడే చెరువులు,

కుంటలు, ప్రభుత్వ భూములు ఆక్రమణ కాకుండా కాపాడగలుగుతామని గతంలో ప్రజాప్రతినిధుల ఒత్తిడి ఉందని చెప్పినటువంటి స్థానిక రెవిన్యూ, మున్సిపల్ అధికారులు ఇప్పుడు పాలకమండలి కూడా లేదు కదా పూర్తి అధికారం ఇక్కడ ఉన్న అధికారుల చేతుల్లోనే ఉంది కదా మరి ఎందుకు సంబంధిత కబ్జాదారుల పైన కేసులు పెట్టడం లేదో వారికే తెలియాలని ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు మేల్కొని చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి పాపాయకుంట చెరువును కబ్జాలకు గురి రాకుండా కాపాడాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాస్ నాగరాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి రవి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, సతీష్ కృష్ణ, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ కు సన్మానం.



యాదాద్రి భువనగిరి/రాజాపేట మార్చి 19 వుదయం ప్రతినిధి: రాజాపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను బుధవారం పలువురు సత్కరించి అభినందించారు. దూది వెంకటపురం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు సామాజికవేత్త దైతల శివకుమార్ గౌడ్, గొడిసెల కంఠం గౌడ్ లు పాల్గొన్నారు.

## నమిలలో బడిబాట కార్యక్రమం నిర్వహించిన హెచ్ఎం భరత్ కుమార్.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 19 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం నమిల గ్రామంలో ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణలో బుధవారం బడి బాట కార్యక్రమం జంగాల కాలనీ లో ఇంటింటి అక్షర సర్వే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ నిర్వహించారు. తల్లి దండ్రులని గ్రామస్థులను కలసి ప్రభుత్వ పాఠశాలల్లో ఆటవస్తువులు, ఉచిత మధ్యాహ్నభోజనం, పుస్తకాలు, 2జతలు యూనిఫామ్ ఇతర సదుపాయాలను ప్రభుత్వం అందిస్తున్న విషయం వివరించారు. .చదువంటే కొనుట కాదని భవిష్యత్ నిర్మాణానికి బంగారు బాటలు వేసేది ప్రభుత్వ బడులే నని అన్నారు.కులమత భేదాలు, డొనేషన్లు ఫీజులు,లేకుండా జ్ఞానాన్ని ప్రసాధించేదే సర్కారు బడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్, అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మ, ఉపాధ్యాయులు మమత, భార్గవి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## అధిక రుసుము వసూలు చేస్తే చేస్తే చర్యలు తప్పవు.

యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 19 వుదయం ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా ఈ – జిల్లా మేనేజర్ యన్.సాయి కుమార్ బుధవారం రాజపేట మండలంలోని పలు మీసేవ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నూతనంగా చేపట్టిన పథకాల గురించి మీసేవ కేంద్రాల నిర్వహకులకు తగు సూచనలు , సలహాలు ఇచ్చారు. ప్రజలు నిర్ణీత రుసుము చెల్లించి మీ సేవని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవని మీసేవ నిర్వాహకులను హెచ్చరించారు.



## కల్వకుంట్ల సుజిత్ రావు కూన గోవర్ధన్ ను సన్మానించిన రాజేందర్ రెడ్డి



మెట్ పల్లి మార్చి 19 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ టి పి సి సి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో బుధవారం మేడిపల్లి మండలం తొంబర్ రావుపేట గ్రామానికి చెందిన చెందిన కాంగ్రెస్ నాయకులు బద్దం రాజారెడ్డి టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా నాయకులు మామిడి రాజశేఖర్ రెడ్డి ఎండి జాఫర్ కళ్యాణ గంగాధర్ ఇప్పపల్లి గణేష్ తోగిటి నాగరాజు జిందం ప్రకాష్ రెండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ ఎస్సీ రిజర్వేషన్ ఏకగ్రీవ తీర్మానం పట్ల రాజపేటలో సంబరాలు.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 19 వుదయం ప్రతినిధి: అసెంబ్లీలో బీసీ,ఎస్సీ రిజర్వేషన్ల ఏకగ్రీవ తీర్మానం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం రాజపేట జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, మంత్రులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ల ల ఫ్లెక్సీ ఫోటోలకు పాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. నినాదాలు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐదేని నవీన్ కుమార్, రేగు సిద్ధులు, చిమ్మి సత్యనారాయణ, కాల్వపల్లి పాండు, బత్తిని సుధాకర్ గౌడ్,పుల్లంగారి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి యువకుడు మృతి



మార్చి 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలోని బంజారాకాలనీలో వెల్లి నాని అనే వ్యక్తి అక్రమ సంబంధం కారణంగా పురుగుమందు తాగి మృతి చెందడం జరిగింది వివరాల్లోకెళితే వెల్లి సునీత ద్వారా దమ్మపేటలోని బంజారా కాలనీకి చెందిన 22 ఏళ్ల నాని, మాదిగ అనే గృహిణి కొన్ని ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకోవడం జరిగింది ఫిర్యాదుదారుని మృతుడి భర్త అయినవెల్లి నాని, 28 ఏళ్ల సన్నాఫ్ గంగాధర్ రావు, కులం మంగలి, కూలీ, దమ్మపేటకు చెందిన వెల్లి నాని మరొక మహిళతో అక్రమ సంబంధం పెంచుకున్నాడు, దీని కారణంగా ఫిర్యాదుదారుడు మరియు గ్రామస్తులు అతన్ని తిట్టారు. దీని గురించి అతను తన ప్రాణాలపై విరక్తి చెంది తెలియని పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు, పురుగు మందు తాగిన విషయం తెలుసుకొని దమ్మపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మరియు మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ప్రశాంతి ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది, మృతుని భార్య సునీత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

## రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువకులను మోసం చేస్తున్న కాంగ్రెస్.

**రేషన్ కార్డు లేకుండా దరఖాస్తు చేయడం ఎలా?లి**
**నూతన రేషన్ కార్డ్స్ మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలం.**
**రాజీవ్ యువ వికాసం పేరుతో మరో బూటకానికి కాంగ్రెస్ పార్టీ తెర లేపింది.**
**లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నాలు విరమించుకోవాలి..**
**ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ.**



మార్చి 19 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.....ఈ సందర్బంగా భూపాలపల్లి జిల్లా కేంద్రం లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.

.. రాష్ట్రంలో ఎస్సి, ఎస్టీ బిసి,ఎంబిసి, మైనార్టీ కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు ఎన్నో సంవత్సరాలనుండి అమలు చేస్తున్నారని, కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయాల్సి ఉండగా, రాజీవ్ యువ వికాసం పేరుతో నూతనంగా పథకాన్ని ప్రారంభించినట్లుగా ముఖ్యమంత్రి మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేయాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని,కొత్తగా పెళ్ళి అయిన నిరుద్యోగ యువత వారి వారి తల్లి తండ్రుల రేషన్ కార్డు లో నుండి పేర్లు తొలగించుకని కొత్త రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకున్నారుని, గత కొన్ని నెలలుగా రేషన్ కార్డ్స్ జారీ చేస్తామని ప్రభుత్వం ఊరిస్తుందని,. అవి జారీ చేయకుండానే రాజీవ్ యువ వికాసం పథకం మొదలు పెట్టడం వల్ల లక్షల్లో నిరుద్యోగ యువత నష్ట పోవాల్సి వస్తుందని రాజయ్య మాదిగ ఆవేదన వ్యక్తం చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న ముందు కొత్త రేషన్ కార్డు లను మంజూరు చేసి ఆ తర్వాత యువ వికాసం పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేసారు.... లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ శీలపాక హరీష్ మాదిగ,, మలహార్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు..

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీసీ-ఓసీ సంఘం నాయకులు



మధిర, మార్చి19(వుదయం ప్రతినిధి) 30 ఏళ్ల మందకృష్ణ మాదిగ పోరాటానికి ఫలితంగా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు బిల్లు పాస్ అయిన సందర్భంగా మధిర అంబేద్కర్ సెంటర్ లో మాదిగల కోసమే కాదు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు మరియు అగ్రకులంలో పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీసీ సంఘ నాయకులు నాగులవంచ ఏడుకొండలు, వి హెచ్ పి ఎస్ గూడపాటి కృష్ణారావు.

## ఉప్పలపాటి సుబ్బయ్య కు ఘన నివాళులర్పించిన సండ్ర.



వేంసూర్ మార్చ్ 19 (వుదయం ప్రతినిధి)వేంసూర్ మండలం దూళ్ళ కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి సుబ్బయ్య పరమదించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన సండ్ర వెంకట వీరయ్య దంపతులు.వీరితోపాటు ఉప్పలపాటి కృష్ణయ్య, ఉప్పలపాటి సత్యనారాయణ,రాజు, కలపాల వాసు,వి.వెంకటేశ్వరరావు, ప్రసాద్,కుక్కలపాటి సుధాకర్ ,కూసంపూడి రామారావు, కూసంపూడి మహేష్, పగుట్ల వెంకటేశ్వరరావు,పాల వెంకటరెడ్డి, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, పుచ్చకాయల శంకర్ రెడ్డి, దొడ్డ చెన్నకేశవరెడ్డి, గాదె శ్రీను, వీసంపల్లి మోహనరావు , చాంద్బాషా,వల్లభనేని పవన్, పర్వతనేని వేణు,తదితరులున్నారు

## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ



బూర్గంపహాడ్ మార్చి 19(వుద యం):భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో టీ పి సి సీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ డి సి సి అధ్యక్షులు ఫారెస్ట్ డెవలప్మెంట్ ఛైర్మెన్ పోదే%శీ% వీరయ్య పినపాక శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్లు అదేశాల మేరకు ఎస్ సి వర్గీకరణకు శాస న సభ,శాశనమండలి ఎకగ్రీవఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ అధ్వర్యంలో బుధవారం తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ముందుగా రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి సారథ్యంలో యస్ సి వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేసిందని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం హర్షనియమన్నారు ఈ సందర్భంగా వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజి పిఎ సి ఎ స్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఐ యన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వరరెడ్డి బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు ఐ యన్ టి యు సి యూత్ జిల్లా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ మాజి మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకరరెడ్డి వాసుదేవరావు బి ప్రసాద్ వై సుధాకరరెడ్డి కే వెంకట్రామిరెడ్డి దాసరి సాంబ చిప్పరాజు మండల మహిళా నాయకురాలు టి దేవి అలివేలు చిన్నమ్మాయి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పామకుంటలో బెల్ట్ షాపు పై కేసు నమోదు .

యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 19 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం పాముకుంట గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆలేరు ఎక్సయిజ్ శాఖ సీఐ దీపిక తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థినులకు ప్యాడ్స్ పెన్స్ పంపిణి

బూర్గంపహాడ్ మార్చి 19(వుదయం ):బూర్గంపహాడ్ మండల కే%శీ%ద్రంలోని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పి. ఎస్. ఆర్ యూత్ ఆధ్వర్యంలో మాజి సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి చేతులమీదుగా ప్యాడ్స్, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కష్టంతో, కాకుండా ఇష్టంతో చదువుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పి యస్ ఆర్ యూత్ నాయకులు బాదం మణికంఠారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ వాసు కే వెంకట్రామిరెడ్డి ప్రభాకర్ యాదవ్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం



సంగెం మార్చి19(వుదయం ప్రతినిధి): మండలంలోని నార్లవాయి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి ములుగురి శ్రీనివాస్ భార్య పుష్ప అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సమాచారాన్ని బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పేసరు విజయ్ చందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన విజయ్ చందర్ రెడ్డి ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి కుటుంబానికి అన్నివేళలా అందుబాటులో ఉంటామని దహన సంస్కారాలకు మృతురాలి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దామరుప్పుల, చంద్ర మొగిలి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, ముల్క ప్రసాద్, చొక్కం శ్రీనివాస్, వేల్పుల రాజకుమార్, మందాటి శ్రీకాంత్, బత్తుల సుమంత్, భుక్యా వెంకన్న, కాగితాల సాయికుమార్, నర్సయ్య, గోనె ముకుందం, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మి నృసింహుని రథోత్సవం

- రథాల పై భక్తులకు దర్శనమిచ్చిన ముప్పురు స్వాములు
- భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగిన పురవీధులు







ధర్మపురి మార్చి 19(వుదయం విలేకరి): ధర్మపురి శ్రీలక్ష్మి నారసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధ వారం స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు.ప్రాతః కాలం నుండే సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి గోదావరి స్నాన మాచరించి స్వామివారిని దర్శించుకున్నారు.యజ్ఞచార్యులు పురుషోత్తమా చర్య నేతృత్వంలో ముఖ్య అర్చకులు నంబి. శ్రీనివాస చార్యులు, ఉప ప్రధాన అర్చకులు నెరేళ్ల శ్రీనివాస చార్యులు,అర్చకులు రమణాచార్య, వేద పండితులు బొజ్జా రమేష్ శర్మ,ముత్యాల శర్మ ,పాలేపు ప్రవీణ్ కుమార్ శర్మ, అర్చకులు నంబి. అరుణ్‌నేరేళ్లవిజయ్,నేరెళ్లవంశీ,నేరెళ్లసోమనాచార్యమంత్రోచ్చారణ ల మధ్య ఆలయ చైర్మన్ రవీందర్,ఈఓ పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలో ఉత్సవ మూర్త్యా హుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రంగురంగుల పువ్వుల తో అలంకరించిన రథాలపై స్వామివారిని ఆశీనులను చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం స్వామివారి రథాలకు కొబ్బరికాయు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి రథాలను భక్తుల గోవింద నామస్మరణల మధ్య పురవీధుల గుండా ఇసుక స్థంభం మీదుగా నంది కూడలి వద్ద ముప్పురు స్వాములు భక్తులకు దర్శనమిచ్చారు. గోవింద నామస్మరణతో నంది కూడలి మార్మోగింది.అనంతరం అదే మార్గం గుండా రథాలు వెనుతిరిగి ఆలయానికి రాగా శ్రీ యోగ,ఉగ్ర నరసింహ, వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి న అనంతరం గోదావరి నది కి



ఊరేగింపుగా వెళ్లి శంకు చక్రాలతో చక్రతీర్థం, మంగళ స్నానాలు ఆచరించి షోడశోపచార పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి కి పుష్ప యాగం, నాగవెల్లి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి స్వామి వారి రథోత్సవం బ్రహ్మోత్సవాలకు సహకరించిన భక్తులు, పుర ప్రజలు, పోలీసు సిబ్బంది వైద్య, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేసవి కాలం దృష్ట్యా నవదుర్గా సేవా సమితి



ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు చల్ల పంపిణీ చేశారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ధర్మపురి సీఐ రాం నర సింహా రెడ్డి,మాల్యాల సీఐ నీలం.రవి,కోడిమ్యాల సీఐ సందీప్, నేతృత్వంలో ఎస్సై లు ఉదయ్ కుమార్,ఉమా మహేష్, సతీష్, శ్రీధర్ రెడ్డి,దత్తాత్రేయ, కుమార స్వామి లు బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో సూపరిండెంట్ కిరణ్, ధర్మకర్తల మండలి సభ్యులు అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షల పై అవగాహనా



కుకునూర్ పల్లి 19మార్చి/వుదయం:ఈరోజు లకడారం హైస్కూల్లో పదవ తరగతి పరీక్షలు ఉన్నందున పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ మరియు పెన్నులు అందజేసిన బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య. అయిలయ్య మాట్లాడుతూ రేపనుండి జరగబోయే పరీక్షలు విద్యార్థులు 10/10 మార్కులు వచ్చే విధంగా బాగా చదివి లకుడారం గ్రామానికి మంచి పేరు తల్లిదండ్రుల గౌరవం పెంచాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నాయిని శ్రీనివాస్ రెడ్డి నియామకం.



బయ్యారం (వుదయం ప్రతినిది)మార్చ్ 19.తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నాయిని శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రంను, రాష్ట ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు చీమ శ్రీనివాస్,అడ్వాకెట్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఛైర్మెన్ నందగిరి రజినికాంత్ అందచేసినట్లు తెలిపారు .బయ్యారం మండలం మేజర్ గ్రామపంచాయితీకి చెందిన నాయిని శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షుడు గా విధులు నిర్వహిస్తూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ప్రకటించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మలి దశ ఉద్యమములో ముఖ్యంగా 2007 నుండి 2014 వరకు జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్టం కోసం అలుపెరగని పోరాటం చేసిన నాకు ,ఆనాడు తెలంగాణ రాష్ట సమితి జెండా పట్టుకొని ప్రత్యేక రాష్ట్ర సాదనే ధ్యేయంగా పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాలు నిరసన లు విజయవంతంగా నిర్వహించినట్లు వారి సేవలను గుర్తు చేసుకున్నారు.

# తుమ్మిళ్ల నీటి విడుదల ఎప్పుడు

## పంటలు ఎండుతున్నాయి బిజెపి నాయకులు రాజగోపాల్



అలంపూర్ మార్చి 19 (వుదయం ప్రతినిధి) బిజెపి నాయకులు రాజ్ గోపాల్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శివాలయం ఆర్డీఎస్ కాలువ ప్రక్కన తుమ్మిళకు నీటి విడుదల ఎప్పుడని, రైతుల పంటలు ఎండిపోతున్నాయని ఒక రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా గా విచ్చేసిన బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో వరప్రదాయినిగా ఉన్న ఆర్డీఎస్ ఆయకట్టు కింద రైతులు సాగు చేసిన పంటలకు చివరి దశలో నీళ్లు అందక ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏపీ తెలంగాణ జాయింట్ ఉమ్మడి ఇండెంట్ నీటి విడుదల మార్చి 5 నుంచి 13 వరకు కొనసాగింది. తుంగభద్ర డ్యాం నుంచి నీటి విడుదల ఆగిపోయి మూడు రోజులు అవుతున్నా తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం నుంచి నీటి విడుదల కొనసాగడం లేదు. నీటి విడుదల కోసం రైతులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు

. యాసంగిలో 37వేల ఎకరాల పై చిలుకు సాగు చేసిన పంటలకు నీటి తడులు అందించాలని టీబీ డ్యాం నుంచి వచ్చిన వరదలకు ఆర్డీఎస్ ఆయకట్టుకు సుమారు 6 టి ఎమ్ సి నీటిని ఆర్డీఎస్ ఆయకట్టు కింద వాన కాలంలో సాగుచేసిన పంటలకు అలాగే యాసంగిలో సాగుచేసిన పంటలకు ఐదు విడతలుగా టీబీ డ్యాం నుంచి నీటి విడుదల చేయించారు. మార్చి 13 నాటికి నీటి వాటాను పూర్తిగా వినియోగించు కోవడం జరిగింది. కానీ 14 రోజులవుతున్న ఆర్డీఎస్ ఆయకట్టు చివరి వరకు నీటి తడులు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. యాసంగిలో వరి మొక్కజొన్న, వేరుశనగ, కొర్ర, కూరగాయల పంటలతో పాటు తదితర పంటలు రైతులు సాగు చేసుకోవడం జరిగింది. వరి సాగు చేసుకున్న రైతులకు దాదాపు నీటి తడులు ఏప్రిల్ రెండో వారం వరకు తడులు అందాల్సి ఉంది. టీబీ డ్యాం లో ఇంకా 19 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో టీబీ డ్యాం కలిగి ఉంది. అదనంగా మరో రెండు టీఎంసీల నీటి విడుదల కొనసాగితే ఏప్రిల్ రెండో వారం వరకు నీటి తడులు అంది పంటలు పూర్తిగా చేతికి వచ్చే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు, ప్రజా ప్రతినిధులు రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని మరో రెండు టీఎంసీల నీటి విడుదల జరిగే విధంగా చర్యలు తీసుకోని, వీలైనంత తొందరలో తుమ్మెళ్ళ ఎత్తిపోతల నుంచి నీటి విడుదల చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షులు నాగరాజు, గోపాల కృష్ణ, పిడుగు వెంకటేష్, శశి కుమార్, వెంకటేష్ యాదవ్, జిల్లా మాజీ కార్యదర్శి స్వప్న, నర్సింహా, బి.కె. శ్రీను, లక్ష్మణ్ గౌడ్, మహేష్, రామకృష్ణ, వెంకటేష్, రాజశేఖర్, మల్లేష్, అడవిస్వామి, మహేష్, పర్శరాము, వీరేష్, రంగస్వామి, రఘు, మహేష్ కుమార్ తదితరులు పాలుగొన్నారు.

# గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సాయం



బెల్లంపల్లి, మార్చి19 (వుదయం ప్రతినిధి)గాయత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల జ్యోతి నర్సయ్య ల (సిల్వర్ జూబ్లీ) 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కంబాల నర్సయ్య తాండూరు మండలంలోని గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన ఎమ్మర్ల వెంకటేష్ కావేరిలా కూతురు వివాహానికి క్వింటాలు బియ్యం, రూ 5016 ఆర్థిక సాయం చేసి గొప్ప మనస్సు చాటుకున్నారు. అలాగే మాదారం టౌన్ షిప్ కు మీ స యాదగిరి భార్యకు పక్షావటంతో మంచపట్టగా దయనీయ స్థితిలో ఉన్న ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ చిరుసాయంగా రూ 5000 ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

# రథోత్సవం...



కోరుట్ల మార్చి 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో షోడశ (17) వార్షికోత్సవం సందర్భంగా బుధవారం శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీమన్నారాయణ స్వామి దేవాలయం నుండి మొదలుకొని నంది చౌరస్తా వరకు స్వామివారి రథోత్సవం మహిళల కోలాటాల మధ్య నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా రథోత్సవానికి ప్రత్యేక పూజ హోమ కార్యక్రమాలు యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈకార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీకాంతాచార్యులు బాలాజీ స్వామి వరుణ్ వాసుదేవాచార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపెరంబదూరి శ్రీనివాసాచార్యులు మర్రిపల్లి రంగాచార్యులు ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులు బూరుగు తిరుమల్ గాయత్రీ దంపతులు ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ ఉప్పులూరి రాఘవులు పడాల వెంకటేశ్వరరావు చిలుక గంగాధర్ పరిసర గ్రామాల ప్రజలు కాలనీ వాసులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదును పరిష్కరించిన.. తహసిల్దార్



లక్షెట్టిపేట, మార్చి 19 (వుదయం ప్రతినిధి) : లక్షేటిపేట మున్సిపాలిటీకి చెందిన శాంతమ్మ ఈ నెల 17న మంచిర్యాల జిల్లా కలెక్టర్ వద్ద ప్రజావాణి ఫిర్యాదులో తన భర్త నుండి విరాసత్ గా పొందిన భూమి ఊత్కుర్ శివారులోని సర్వే నెంబర్ 362/రూ, 0.20 గుంటల విస్తీర్ణం గల ఇట్టి భూమిని తను ఊర్లో లేని సమయములో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేస్తున్నారని ఇట్టి భూమిని రికార్డుల ప్రకారముగా అన్ని ఆధారాలు పరిశీలించి తన భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇట్టి దరఖాస్తు ప్రకారం జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం స్పందించిన లక్షేటిపేట మండల తాసిల్దార్ దిలీప్ కుమార్. సురిమిల్ల శాంతమ్మ కు చేందిన భూమిని తహశీల్దార్ సమక్షంలో మండల సర్వేయర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇట్టి భూమికి హద్దులు నిర్ణయించి ఇరు పార్టీలకు ఆమోదయోగ్యంగా కేసును పరిష్కరించి సురిమిల్ల శాంతమ్మ యొక్క భూమి సీమను నిర్ణయించడం జరిగింది.

# అన్నదాతలకు బడ్జెట్ భరోసా...

**సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్**



జగిత్యాల మార్చి 19 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నదాతలకు భరోసా నిచ్చిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర బడ్జెట్ పై విలేకరులతో మాట్లాడారు మొత్తం బడ్జెట్ 3,04,965 కోట్లు రూపాయలు కాగా అందులో ఏకంగా వ్యవసాయ శాఖ కు 24,439 కోట్లు రూపాయలు కేటాయించారని రైతు భరోసా పథకంకు 18 వేల కోట్లు రూపాయలు మంజూరు చేసినట్లు ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభ లో వెల్లడించారన్నారు ప్రభుత్వం ఇటీవలే మూడు ఎకరాల లోపు ఉన్న 44.82 లక్షల మంది రైతులకు 3,487,82 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను జమచేసిందని గుర్తు చేశారు .మిగితా వారికి త్వరలో నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని ఆమేరకు ఈ బడ్జెట్ లో రైతు భరోసాకు 18 వేల కోట్లు రూపాయలు కేటాయించడంతో త్వరలోనే అన్నదాతల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం అందే అవకాశం ఉందని హరి ఆశోక్ కుమార్ అన్నారు

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



లక్షెట్టిపేట, మార్చి19 (వుదయం ప్రతినిధి): చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాలలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... లక్షెట్టిపేట మున్సిపాలిటీ ఇటిక్యాల చెందిన మేడి లింగయ్య (65) అనే వ్యక్తి చేపలు పట్టి కుటుంబాన్ని పోషించుకునేవాడు. రోజు పనిలో భాగంగా ఉదయం 5 గంటలకు చేపలు పట్టేందుకు వెళ్లాడు. మధ్యాహ్నమైన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గోదావరి వద్దకు వెళ్లి చూసేసరికి నది ఒడ్డున చనిపోయి ఉన్నాడన్నారు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సాగు నీళ్లు అందక పంటలు ఎండిపోపోతున్నాయి పంటలు ఎండటం ప్రభుత్వ వైఫల్యమే

**అఖిలభారత కిషన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్**



సంగెం మార్చి 19 వుదయం ప్రతినిధి మండలంలోని గవిచర్ల గ్రామంలో అధికారుల ఆదేశాలకు మేరకు మండల వ్యవసాయ అధికారి యాకయ్య, ఆర్టికల్చర్ తిరుపతి ఎండిపోయిన పంటలను పరిశీలించడం జరిగింది. రైతుల నుండి ఏ విధంగా ఎండిపోయాయని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ సాగు నీరందక యాసంగి పంటలు ఎండిపోతున్నాయి. వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తున్న కాలువలు సరిగ్గా లేక ఎక్కడ సగం ఆయకట్టుకు సైతం మీరు అందుతలేదు. ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నప్పటికీ అధికారుల ప్రణాళిక లోపం ఏళ్ల తరబడి మెయింటెనెన్స్ లేక నీళ్లు రావడంలేదని అన్నారు. ఈ దేవాదుల ప్రాజెక్టు కాల్వ ద్వారా నీళ్లు ఇస్తే మా పంటలో ఎండిపోకుండా లేవని విలువైన భూమిలో మేము కెనాల్ కు కాల్వ కింద భూములు ఇవ్వడం జరిగింది. ఇట్టి కాలువలు తీసినప్పటినుండి నేటి వరకు నీళ్లు అందించ లేకపోతున్నారు ఇరిగేషన్ ప్రాజెక్టు వారు మా బాధలు ఎవరితోని చెప్పాలని మేము పంటలకు పెట్టుబడి పెట్టి ఎంతో నష్టపోయామని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ కెనాల్ ద్వారా నీళ్లు అందించి మా పంటలకు కాపాడాలని రైతులు కోరుకున్నారు. వ్యవసాయ అధికారులు నీరు లేకనే పంటలు ఎండిపోయాయని తక్షణమే అధికారులకు తెలియజేసి ఈ దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తే పంటలు ఎండిపోకుండా ఉండేవని రైతులకు చెప్పడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ దేవాదుల ప్రాజెక్టు ద్వారా బొల్లికుంట నుంచి మొదలుపెట్టి తీగరాజుపల్లి చివర వరకు ఈ కాలువల ద్వారా నీరు వెంటనే అందించి సాగునీరు, తాగునీరు ఇలాంటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులు అధికారుల మీద ఉందని అన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రైతులకు నీరందించకపోతే రైతులందరినీ సమీకరించి ఎక్కడికి అక్కడ ప్రజా ఆందోళన చేపడుతాం దీనికి పాలకులు ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి. ఇస్మాయిల్, గోనే రామచందర్, జక్కా అశోక్, రైతులు గుండెబోయిన ఎల్లగౌడ్, సంపత్, వక్కల లింగమూర్తి, రాములు, గుగులోతు హరి, వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

# బీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో తాను నాయక్ 75వ వర్ధంతి

పాలకుర్తి, మార్చి 19(ఎ.ఎం.ఎస్): బంజారాల ముద్దుబిడ్డ, తెలంగాణ తొలి దశ రైతాంగ పోరాట యోధుడు, రజాకార్లను చీల్చి చెండాడిన బంజారా యుగపురుషుడు జాటోత్ తాను నాయక్ 75వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో విగ్రహ ప్రతిష్టాపన స్థలం దగ్గర విగ్రహానికి బీహెచ్పీఎస్ సంఘము తరుపున పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బానోత్ మహేందర్ నాయక్, బీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ రాంసింగ్ నాయక్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.